క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి కృషి



సీసీరోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య

రాజాపేట : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి కృషిచేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని నర్సాపురం, రాజాపేట, పుట్టగూడెం, నెమిల గ్రామాల్లో రూ. 45 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని ఆయా శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను శాలువాలతో సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, పెంటయ్య గౌడ్, సిలివేరు బాలరాజు గౌడ్, బల్ల యాదేష్, రాంజీనాయక్, విఠల్ నాయక్, నరేష్, రవీందర్ నాయక్, సురేందర్, నవీన్, గణేష్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

మోత్కూరు : వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చేపట్టిన పలు వాటర్ పైప్ లైన్ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, మలిపెద్ది రజిత, ఆనందమ్మ, అబ్దుల్ నబీ, సుల్తానాబేగం, నాగార్జున్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ. తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను పరిశీలించారు . ఆమె వెంట ఏఓ అరుణకూమారి. ఏఈఓ శ్వేత పాల్గొన్నారు.

కల్యాణ వేదిక ఏర్పాటుకు స్థల పరిశీలన

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న కల్యాణోత్సవ వేదిక ఏర్పాటు కోసం ఆలయ సివిల్ విభాగానికి చెందిన అధికారులు గురువారం ఆలయ పరిసరాలను పరిశీలించారు. 18వ తేదీన నిర్వహించే శ్రీస్వామి అమ్మవార్ల తిరు కల్యాణ వేడుక కోసం ఉత్తర దిశలోని రథశాల వద్ద కల్యాణ వేదిక ఏర్పాటు కోసం కొలతలు తీసుకున్నారు.

భూములను కాపాడాలి

భువనగిరిటౌన్ : వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో షేక్ ఉమర్, ఎండీ ఇబ్రహీం, ఎండీ అహ్మద్, ఎండీ జలాల్, అబ్దుల్ రెహమాన్, ఎండీ రషీద్, రహీం ఖాన్, ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లిలో ఐఐహెచ్‌టీని ఏర్పాటు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఐఐహెచ్‌టీ(ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ)ని పోచంపల్లిలో ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని ఏఎమ్మార్ స్మారక భవనంలో సీపీఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో యాదయ్య, మహేందర్, నాగభూషణ్, కృష్ణమూర్తి, నర్సింహ, గణేశ్, రాములు పాల్గొన్నారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

యాదగిరిగుట్ట రూరల్: ఉరివేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌరాయపల్లి గ్రామానికి చెందిన ఉట్కూరి కరుణాకర్ (37) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జరిగిన గొడవలే తన చావుకు కారణమని ఒక సూసైడ్ నోట్ లభించింది. ఇటీవల పది రోజుల క్రితం ఓ వివాదంలో కరుణాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటుగా హత్యాయత్నం కేసు కూడా నమోదైందని అప్పటినుంచి కరుణాకర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ రమేష్ తెలిపాడు.

కొండంపేట వాసికి డాక్టరేట్

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల పరిధిలోని కొండంపేట గ్రామానికి చెందిన చిప్పలపల్లి నా గరాజు డాక్టరేట్ పట్టా పొందారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూరు మండలంలో తాగు, సాగు నీ టి పారుదల ప్రయోజనాల కోసం భూగర్భ జలంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రభాకర్ చేతులమీదుగా గురువారం హైదరాబాద్‌లో ఆయన డాక్టరేట్ అందుకున్నారు.

మహిళలను అందరూ గౌరవించాలి

భువనగిరి క్రైం : మహిళలను అందరూ గౌరవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు అన్నా రు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ, న్యాయ వాదుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులకు, కోర్టు మహిళా సిబ్బందికి నేటి సమాజంలో మహిళల పాత్ర డిబేట్, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : కలెక్టర్

బీబీనగర్: మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు కల్పించుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో గల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు మంజూరైన రూ. 25లక్షల రుణాల చెక్కును అందజేశారు. బ్యాంక్ ఖాతాదారురాలైన అడ్డగుల్ల లక్ష్మి ప్రమాదవశాత్తు మరణించడంతో ఆమెకు మంజూరైన రూ. 36లక్షల ప్రమాద భీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్న వివిధ



భువనగిరి క్రైం : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

స్కీంలను సద్వినియోంగ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి క్రిష్టన్, ఐఓబీ బ్యాంక్ చీఫ్ రీజినల్ మేనేజర్ రంజై కుమార్ మిశ్రా, ఎంపీడీఓ శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, ఐఓబి బ్యాంక్ మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలు ఉద్యమించాలి

చౌటుప్పల్ : స్వేచ్ఛా, సమానత్వం కోసం మహిళలు సమైక్యంగా ఉద్యమిం చాలని, స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడులు, వివక్ష, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు



బీబీనగర్ : మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్

అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళల సమస్యల పరిష్కారానికి మహిళలను చైతన్యం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో దొడ్ల అండాలు, బత్తుల వరలక్ష్మి, రాణి, లలిత, గీత, రూప, రమాదేవి, భారతమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని వివేకానంద, క్రిష్ణవేణి హైస్కూల్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో కుటుంబ పోషణ

- భర్త దూరమైనా ఆత్మస్థైర్యంతో ముందుకు..
- ఇద్దరు పిల్లలను ఎంబీబీఎస్ చదివిస్తున్న జక్కుల మహాలక్ష్మి



కుట్టు శిక్షణ నేర్పిస్తున్న జక్కుల మహాలక్ష్మి

మోత్కూరు : భర్త చనిపోయినా ఆత్మ స్థైర్యం కోల్పోకుండా కుటుంబాన్ని పోషిస్తూ ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదవిస్తోంది ఉమ్మడి మోత్కూరు మండలం ఆజీంపేట గ్రామానికి చెందిన జక్కుల మహాలక్ష్మి. సుమారు 14 ఏళ్ల క్రితం భర్త మల్లేష్ గుండెపోటుతో మరణించిన సమయంలో తొమ్మిదేళ్ల కూతురు భార్గవి, ఏడేళ్ల కుమారుడు సాయికిరణ్ ఉన్నారు. వారి చదువులు, కుటుంబ భారం మహాలక్ష్మిపై పడింది. దీంతో ఆమె టైలరింగ్ చేస్తూ.. ఇతరులకు నేర్పిస్తూ దానిపై వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తోంది. తాను ఉ పాధి పొందుతూనే ఇప్పటి వరకు సుమారు 50 మంది యువతులు, మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించారు.

ఎంబీబీఎస్ చదువుతున్న పిల్లలు..

తండ్రి లేని పిల్లలు అని భార్గవి, సాయికిరణ్‌కు పదో తరగతి వరకు మోత్కూరులోని ఓ ప్రైవేట్ పాఠశాల ఉచిత విద్యను అందించింది. హైదరాబాద్‌లో ఇంటర్ చదివారు. అమ్మ కష్టం వృథా కావొద్దని వారిద్దరూ ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ప్రస్తుతం నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో భార్గవి ఎంబీబీఎస్ 4వ సంవత్సరం చదువుతోంది. హైదరాబాద్ సీఎంఆర్ మె డికల్ కాలేజీలో సాయికిరణ్ ఎంబీబీ ఎస్ ఫస్టియర్ చదువుతున్నాడు.

కుట్టు శిక్షణ సంతృప్తినిస్తోంది



యువతులు, మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇస్తుంది. భర్త లేని వారికి ప్రధానంగా టైలరింగే జీవనాధారంగా మారింది. మహిళలు స్వశక్తితో ఉపాధి మార్గాలు ఎంచుకొని ఆర్థిక స్వావలంభన సాధించడానికి టైలరింగ్ వృత్తి ఎంతో దోహద పడుతుంది. మగ్గం వర్క్ ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తుంది. **– జక్కుల మహాలక్ష్మి**

రేపటికి ముందడుగు

మోత్కూరు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లను, మహిళలను సన్మానించిన రెడ్‌క్రాస్ సభ్యులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీని అందరి సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీ నర్సింహ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన చైర్‌పర్సన్‌ను, కౌన్సిలర్లను, కోఆప్షన్ సభ్యులను ఆర్యవైశ్య సంఘం, మెకానికల్ల సంఘం, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రెడ్‌క్రాస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా స్వయం కృషితో ఎదుగుతున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహ రెడ్డి ,రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.మహేందర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి డి.అంజయ్య, జిల్లా డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, శంకర్ రెడ్డి, ఎస్.ఎన్.చారి, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రెడ్‌క్రాస్ మండల శాఖ అధ్యక్షులు ఒ.సత్యనాథ్, మెట్టు మంగేష్, వెంకట్‌రెడ్డి, బుస్సా రవి, బి.మధు, ఎ.అనిల్, ఎండీ.అహ్మద్, జయపాల్‌రెడ్డి, మొగుళ్లపల్లి సోమయ్య, అరుణపాపిరెడ్డి, బద్దం పద్మ, సూరోజు జ్యోతి, లక్ష్మి, వెంకటరమణ, పెండెం భాగ్యలక్ష్మి, జక్కుల మహాలక్ష్మి పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : భువనగిరి ఖిలా అభివృద్ధి కోసం స్వదేశీ దర్శన్ పథకం 2.0 కింద కేంద్ర ప్రభుత్వం రూ. 69కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం భువనగిరి ఖిలాను పట్టించుకోకపోవడంతో నిర్లక్ష్యానికి గురైందన్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, ఉమా శంకర్, నీలం రమేష్, భిక్షపతి, నాగరాజు, సంతు పాల్గొన్నారు.

కూతురే సర్వస్వం..



కూతురు సాహితితో తల్లితండ్రులు శ్రీనివాస్‌రెడ్డి-పావని(ఫైల్)

రామన్నపేట: వారసుడికోసం తల్లితండ్రులు పరితపిస్తుంటారు. ఇరువైపుల తాతలు, అవ్వలు కూడా వారసుడినే కోరుకుంటారు. తొలుత పుట్టిన కూతురుతో సరిపెట్టు కోవడమే కాకుండా ఆమెను ఉన్నత చదువులు చదివించి ఆదర్శంగా నిలిచారు రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన బండ పావని-శ్రీనివాస్‌రెడ్డి దంపతులు.

ఉన్నత చదువు చదివి...

రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన బండ శ్రీనివాస్‌రెడ్డిది వ్యవసాయ కుటుంబం. ఎంఏ (అర్థశాస్త్రం) వరకు చదివాడు. 1998లో పావనితో వివాహం జరిగింది. ఈ దంపతులకు 1999 అక్టోబర్ 1వతేదీన కూతురు జన్మించింది. తల్లితండ్రులు ఎంతో ఆనందించారు. ఆ దంపతుల తల్లితండ్రులకు వారసుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. కూతురైనా, కుమారుడైనా ఒక్కరే చాలని నిర్ణయించుకున్న ఆ దంపతులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారు. కూతురును చిన్నప్పటి నుంచే చదువులో రాణించేలా తల్లితండ్రులు ప్రోత్సహించారు. 6వ తరగతి వరకు రామన్నపేట మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో, నల్లగొండ ఎస్‌పీఆర్‌లో ఎస్ఎస్‌సీ వరకు చదివి ఉతీర్ణత సాధించింది. మాదాపూర్ హైటెక్‌సిటీలోని నారాయణ కళాశాలలో ఇంటర్ చదివిన సాహితి 2018లో ఐఐటీ పరీక్షలో జాతీయస్థాయిలో 1,500 ర్యాంకు సాధించింది. మంచి ర్యాంకు రావడంతో ఉత్తరాఖండ్‌లోని పేరొందిన రూర్కి ఐఐటీలో ఈఈఈలో సీటు సాధించి కోర్సు పూర్తి చేసింది. రెండేళ్లక్రితం సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరి తల్లితండ్రుల కలలను సాకారం చేసింది.

భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్ల పల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ దాత బిజ్జాల విజయ్‌కుమార్‌విజయరాణీలు, బ్రహ్మశ్రీ మడా పాపాయ్యశర్మ, పాల పవన్‌కుమార్‌శర్మ, దేవాలయం అర్చకుడు దేవ్‌ప్రకాష్‌మిశ్ర, మంచికంటి భాస్కర్, సుధాకర్, ఉపేందర్, బెలిదే ఆశోక్, గజవెల్లి రమేష్, బెలిదే పాండరీనాథ్, సుధాకర్, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం హోమం నిర్వహించి గణపతి, గౌరి, చండీశ్వర, నందీశ్వర, నవగ్రహాలు పూజలు చేశారు. అంజనేయస్వామికి అభిషేకం నిర్వహించినారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షు డు పాలకుర్ల యాదయ్య, గిరి, సతీష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మారుమాముల సదాశివుడు, భద్రి, సందీప్ దంపతులు ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించి అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామడుగు మణికంఠశర్మ, కోతులపురం మహాలింగయ్య, వెంకటేశ్వర్‌రావు, ఆర్ బాలకృష్ణ



సంస్థాన్ నారాయణపురం : స్వామివార్ల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

శర్మ, భాస్కరుణి రఘునాథరాజు, మహేందర్, ఎగ్గిడి కృష్ణ, బచ్చ శ్రీశైలం, మల్లేష్‌గౌడ్, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, రత్నం, గౌతమ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షిక ఉత్సవాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో గురువారం వార్షిక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉప్పల కృష్ణగుప్త-కుసుమ, ఉప్పల అశోక్‌కుమార్‌గుప్త-పద్మ దంపతుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, డైరెక్టర్లు పోలోజు శ్రీలతశ్రీనివాస్‌చారి, వెంకటేశం, చంద్రశేఖర్, నర్సింహ్మా, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, సురేందర్‌రెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, గోశిక రవీందర్, ఎంఎస్.గౌడ్, రమేష్, బాలకృష్ణ, రవి, నర్సింహ, రవి, సూర్యానారాయణ, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆక్రమణకు గురైన భూములపై విచారణ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం శివారులోని వాగు పక్క నదిముంజం భూమిని కొందరు కబ్జా చేశారన్న సమాచారం మేరకు గురువారం రెవెన్యూ, పోలీస్ సిబ్బంది విచారణ జరిపారు. ఆర్‌ఐ రమేష్, సర్వేయర్ సాయి, పోలీస్ సిబ్బంది స్థలానికి పరిశీలించి చదును చేసిన వారి వివరా లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాగునీటి పై సమీక్ష సమావేశం

మోటకొండూర్: మండల కేంద్రంలో తాగునీటిపై ఆర్‌డబ్ల్యూ ఎస్సీ కృష్ణయ్య ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంల్లో వాటర్ పైప్‌లైన్ లీకేజీలు , తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూ ఏఈ సుప్రియా, ఎంపీఓ కిషన్, కారోబార్ శ్రీశైలం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, సౌండ్ సిస్టమ్స్ బహూకరణ

చౌటుప్పల్ : మండల పరిధిలోని అల్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన శ్రీసరళమైసమ్మ దేవాలయం అధ్యక్షుడు అర్ద వెంకట్‌రెడ్డి గురువారం లక్ష రూపాయల విలువైన కంప్యూటర్, సౌండ్ సిస్టమ్, డోర్లు, కిటికీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయుడు జంగాచారి, వరకాంతం మహిపాల్‌రెడ్డి, కొలను మాధవరెడ్డి, సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించుకోవాలి

భువనగిరిటౌన్ : బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించుకోవాలని బీఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజనీర్ ఎం గురువయ్య అన్నారు. గురువారం బీఎస్ఎన్ఎల్ సేవలపై సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నవీన్ రాజు, గోపాలకృష్ణ, భాస్కర్, కిష్టయ్య, ఆంజనేయులు, రాములమ్మ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

సంస్థాన్ నారాయణపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నియమాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దోడ వనజ, మాధవి, దేవిక, శోభ, పుష్పలత, సరోజ, వసంత, వెంకటమ్మ, శివలీల, యాదమ్మ పాల్గొన్నారు.


పశువుల సంతను పునరుద్ధరించాలని వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ రెడ్డి, పట్టణ కార్యదర్శి చేకూరి మల్లేషం, ఆరె శ్రీనివాస్, ఎడ్ల రాము, దశరథ, మత్స్యగిరి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మర్రి కల్పన జాతీయస్థాయి మహిళల హాకీ పోటీలకు ఎంపికైందని హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ఇమామ్ కరీం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వనపర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన కల్పన మార్చి 13 నుంచి మహారాష్ట్రలోని పూణెలో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నద ని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కల్పనను ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం, అధ్యాపకులు అభినందించారు.

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా కంచర్ల గోవర్ధన్‌రెడ్డి



చౌటుప్పల్ : బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన కంచర్ల గోవర్ధన్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి వార్షిక బహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శుక్రవారం రాత్రి కల్యాణం, 9న శతఘటాభిషేకం, 10న రథోత్సవం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు కుడికాల భిక్షపతి గురువారం తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

రామన్నపేట : ట్రెజరరీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలంగాణ ట్రెజరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగుల పురుషోత్తంరెడ్డి అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీఓ) స్టేట్ అడ్వైజర్‌గా ఎన్నికైన ఆయనను గురువారం ఉమ్మడి నల్లగొండ ట్రెజరీ ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో డీడీ సంపూర్ణ, యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఐడీ ప్రసన్నకుమార్, ఎండీ జావిద్, రాజేష్‌కుమార్, కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సాదువెల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండురంగం, ఉపాధ్యాయులు సో మయ్య, సంతోష్, బాలక్రిష్ణ, విద్యార్థులు సుంకె మనివర్ష, ప్రసన్న, మధు శ్రీ, మహేశ్వరం బాలా జీ, సుశాంత్, దీప్తీ శ్రీ, నవనీత, చరణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని మొరిపిరాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి, ఉపాధ్యాయులు ముత్యం అశోక్, జూకంటి కరుణాకర్, సూజాత, ఎర్రబెల్లి నాగమల్లు, సత్యం పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన



ఆత్మకూరు(ఎం): స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు కె. సందీప్‌రెడ్డి, వసంతాదేవి ఎస్ఎంసీ చైర్మన్ ఉపేందర్ పాల్గొన్నారు.



మోత్కూరు : పాలడుగులో..

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యామ్‌కుమార్ , ఉపాధ్యాయులు యాకస్వామి పాల్గొన్నారు.



రామన్నపేట : జనంపల్లి ప్రాథమిక పాఠశాలలో..



యాదగిరిగుట్ట రూరల్: సాధువెల్లిలో..



అడ్డగూడూరు: కంచనపల్లిలో..

బీజేపీ ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ ఎన్నికల ప్రచార రథా న్ని గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, రత్నపురం బలరాం, పట్నం కపిల్, వైజయంతి, చంద్రశేఖర్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, రమేష్, కుమార స్వామి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై గల శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం నంది విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బేతోజు సత్యనారాయణశాస్త్రి అర్చకబృందం కలశస్థాపన పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో విగ్రహదాత ఎం.నర్సింహ-ధనలక్ష్మీ దంపతులు, ఆఫీసర్‌నాగిరెడి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ



మాక్ అసెంబ్లీ లో పాల్గొన్న విద్యార్థులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. మాక్ అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులు అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.సబిత, ఉపాధ్యాయులు శోభారాణి, కృష్ణమూర్తి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్ల పావనికి సన్మానం

రామన్నపేట : వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమసేవలు అందిస్తున్న రామన్నపేట మండలం వెల్లంకి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏఎన్ఎం కూరెళ్ల పావని జిల్లాస్థాయి పురస్కారానికి ఎంపికైంది. గురువారం జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పీడీ క్రిష్ణవేణి ఆమెను సన్మానించారు. ఆమెను మండల వైద్యాధికారి అశ్వినికుమార్ అభినందించారు.

గ్రాడ్యుయేషన్ డే

వలిగొండ : మండల కేంద్రంలోని గాయత్రీ పాఠశాల విద్యార్థులు గురువారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొటం నరహరి, మురళీధర్ రెడ్డి, యాదిరెడ్డి, కొంతం భిక్షపతి, పాలకుర్ల వెంకటేశం, రాము, కవిత, రమేష్, నవీన్ పాల్గొన్నారు.

ఎలిమినేటి మాధవ రెడ్డికి ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతిని గురవా రం నిర్వహించారు. భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రి ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి, వడపర్తి గ్రా మంలోని మాధవ రెడ్డి ఘాట్ వద్ద జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, పట్టణంలోని ఎలిమినేటి మా ధవ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



భువనగిరి రూరల్ : వడపర్తిలోని మాధవరెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న సందీప్‌రెడ్డి, నాయకులు

కృష్ణవేణి స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

రామన్నపేట : మండలకేంద్రంలోని క్రిష్ణవేణి హైస్కూల్‌లో గురువారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు పలు అంశాలపై తయారు చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎస్ఎస్ మణి, రషీద్, మురళీ, నరేష్, ప్రవీన్, అస్మా, సుమయా పాల్గొన్నారు.